# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# ములుగు
# జయశంకర్ భూపాలపల్లి

శనివారం 9 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 9, 2023

MULUGU
JAYASHANKAR BHUPALPALLY

పేజీలు : 8
PAGES : 8




దేశంలో మొదటి సారిగా ఏర్పాటు చేసిన మధ్యప్రదేశ్‌లోని ఇందిరాగాంధీ ట్రైబల్ యూనివర్సిటీ

మధ్య పేజీలో..

### ములుగుకు మణిహారంలా విశ్వవిద్యాలయం

# గిరిజన వర్సిటీ కల సాకారం

**రూ.889.07 కోట్లతో ఏర్పాటు .. 10ఏళ్లకు నెరవేరిన విభజన హామీ**

**బిల్లు ఆమోదంతో మార్గం సుగమం.. యూనివర్సిటీకి మేడారం వన దేవతల పేరు**

**335.04ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయింపు.. 2018లోనే స్థల పరిశీలన పూర్తి**



గట్టమ్మ వద్ద ఉన్న గిరిజన యూనివర్సిటీ భూములు (ఫైల్)

*గిరిజనుల ఎన్నో ఏళ్ల కల సాకారమైంది. ములుగులో దేశంలోనే ప్రతిష్టాత్మకమైన గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. పదేళ్ల నాటి విభజన హామీని నెరవేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు పచ్చ జెండా ఊపింది. ఈ నెల 7న గిరిజన యూనివర్సిటీ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. రూ.889.07 కోట్లతో ఏర్పాటయ్యే యూనివర్సిటీ ములుగు జిల్లాకు తలమానికంలా నిలువనుంది. బీఆర్‌ఎస్ ఎంపీలు, మంత్రులు చేసిన విశేష కృషికి ఫలితంగా గిరిజనులకు ఉన్నత విద్య దరిచేరబోతున్నది.*

- ములుగు, డిసెంబర్ 8 (నమస్తేతెలంగాణ)



## నల్లనేలలో గుర్తింపు పోరు

**ఈ నెల 27న సింగరేణి ఎన్నికలు**

- 11 ఏరియాల్లో 39,832మంది కార్మికులు
- బరిలో 13 కార్మిక సంఘాలు
- నాలుగు సార్లు ఏఐటీయూసీకి, రెండు సార్లు టీబీజీకేఎస్‌కు గుర్తింపు హోదా
- టీబీజీకేఎస్ నేతలతో ఎమ్మెల్సీ కవిత వరుస భేటీలు
- గెలుపే లక్ష్యంగా కార్యాచరణ

మధ్య పేజీలో



వరంగల్ జడ్పీ సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

## డుమ్మా టీచర్లపై చర్యలు తీసుకోండి

**చాలామంది ఉపాధ్యాయులు స్థానికంగా ఉండడం లేదు**

- ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు అనర్హులను ఎంపిక చేస్తున్నరు
- తుఫాన్‌తో నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
- రైతులకు ఎకరానికి రూ.10 వేలు ఇవ్వాలి
- డబ్బు చెల్లించిన రైతులకు యాంత్రీకరణ పథకాన్ని అమలు చేయాలి
- వరంగల్ జడ్పీ సర్వసభ్య సమావేశంలో సభ్యుల డిమాండ్
- 200 యూనిట్ల విద్యుత్, 24గంటల కరెంటు సరఫరాపై స్పష్టతకు పట్టు
- 'వ్యవసాయ యాంత్రీకరణ'ను పక్కనబెట్టాలని ఆదేశాలు వచ్చినట్లు తెలిపిన అధికారులు

2

'చాలా మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు స్థానికంగా ఉండడం లేదు.. సమయానికి విధులకు రావడం లేదు.. పని దినాల్లో రైళ్లు, బస్సుల్లో వచ్చిపోతున్నారు.. వేలకోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేస్తుంటే ఇలాంటి వారి తీరుతో సర్కారు పాఠశాలలపై నమ్మకం కోల్పోతున్న తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపుతున్నరు.. పాఠశాలలపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడింది' అంటూ జడ్పీ సభ్యులు మండిపడ్డారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఎంపికలో విద్యాశాఖ తీరును జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అధ్యక్షతన శుక్రవారం జరిగిన వరంగల్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎండగట్టారు.

- వరంగల్, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ)

## ప్రజల మధ్యే ఉంటా.. అభివృద్ధికి సహకరిస్తా

8

- నిజాయితీతో పని చేశా
- వేల కోట్ల నిధులు తెచ్చి హనుమకొండను ఆదర్శంగా తీర్చిదిద్దా
- ప్రజా తీర్పును గౌరవిస్తున్నా
- గెలిచిన వారందరికీ శుభాకాంక్షలు
- మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్



మాట్లాడుతున్న మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

## మిగ్‌జాం.. ఇగం

- ఉమ్మడి జిల్లాను కమ్మేసిన పొగమంచు
- లైట్ల వెలుతురులో వాహనదారుల ప్రయాణం

- మధ్య పేజీలో



పొగమంచుతో పరకాల పట్టణ రోడ్డు